క్లుప్తంగా

మహిళల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం కృషి

నడిగూడెం : మహిళల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని ఆ పార్టీ మహిళా మోర్చా నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నూనె సులోచన అన్నారు. బుధవారం మండలంలోని రత్నవరంలో బీజేపీ ఆధ్వర్యంలో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి జాతీయ స్థాయిలో మహిళల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేశారని అన్నారు. ముఖ్యంగా మహిళా బిల్లును అమలు చేసిన ఘనత ఆయనదేనన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు బండారు శోభ, కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నడిగూడెం : మండలంలోని రామాపురంలో అదే గ్రామానికి చెందిన సికింద్రాబాద్ సీఐ కుక్కడపు పరశురాం సహకారంతో నార్కెట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 100 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, మందుల శ్రీను, కుక్కడపు భార్గవ్, సాంబశివరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత



బియ్యం, నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

హుజూర్‌నగర్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారాంనగర్, దద్దనాల చెరువు కాలనీలో నాలుగు పేద ముస్లిం కుటుంబాలకు బియ్యం, నిత్యావరసర సరుకులను బుధవారం పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ 1.వేయి విలువ గల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను, సభ్యులు అబ్దుల్ మజీద్, చందు, శివ శంకర్, లక్ష్మణ్, కృష్ణ, సంపత్, రమేష్, చంటి, హమ్మద్, పాషా, సైదా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని వినతి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, కార్మికుల గౌరవ వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం పంపినట్లు హుజూర్‌నగర్‌కు చెందిన కార్మికులు తెలిపారు. గత ఏడాది డిసెంబర్, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన బిల్లులు రావాల్సి ఉందని చెప్పారు. బిల్లులు సకాలంలో, సక్రమంగా రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు, గౌరవ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని వారు కోరారు.

కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



కూలీలకు మజ్జిగ అందజేస్తున్న వీఓఏ

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు వీఓఏ సంఘ బంధం ఆధ్వర్యంలో మజ్జిగ, వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీను, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు పూర్తి

సూర్యాపేట: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేట పట్టణ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్ సమీపంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 10వేల మందిపైనే ఈద్గాకు రానున్నట్లు ముస్లిం మత పెద్దలు చెబుతున్నారు. ఎండ వేడిమి తగలకుండా ఈద్గా మొత్తం టెంట్ ఏర్పాటు చేశారు. జగదీష్‌రెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

'హోమియో'కు వసతి కష్టాలు

- ప్రభుత్వ ఆస్పత్రిలోని పాత క్వార్టర్‌లో కొనసాగుతున్న హోమియో వైద్యశాల
- అక్కడ వంద పకడల ఆస్పత్రి నిర్మించనున్న ప్రభుత్వం
- భవనం కూల్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు



కోదాడ ప్రభుత్వ వైద్యశాలలోని పాత భవనంలో కొనసాగుతున్న హోమియో వైద్యశాల

కోదాడ : వందల మంది పేదలకు నిత్యం విలువైన వైద్యసేవలందిస్తున్న కోదాడ ప్రభుత్వ హోమియో వైద్యశాలకు ఉన్నకాస్త గూడు కూడా లేకుండా పోయేలా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలోని పాత క్వార్టర్‌లో ఈ వైద్యశాలను నిర్వహిస్తున్నారు. కానీ ఇక్కడ వంద పడకల వైద్యశాల నిర్మిస్తున్నందున పాత క్వార్టర్స్ కూల్చడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దీంతో ఇక్కడ ఉన్న హోమియో వైద్యశాలకు వసతి లేకుండా పోతుంది. ఈ వైద్యశాలను ఏర్పాటు చేసి 9 సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇప్పటికీ పక్కా భవనం లేకపోవడం దారుణమని పలువురు అంటున్నారు. కనీస సౌకర్యాలు కల్పించాలని నేతలు, అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో మంచి పేరున్న ఈ వైద్యశాలకు దూర ప్రాంతాల నుంచి వస్తున్న రోగులు కూర్చోవడానికి కూడా వసతి లేక ఇబ్బంది పడుతున్నారు.

వందల సంఖ్యలో రోగులు..

కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో 2015 సంవత్సరంలో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్ఆర్‌హెచ్ఎ) పథకం కింద కేంద్ర ప్రభుత్వం హోమియో వైద్యశాలను ఏర్పాటు చేసింది. ఇక్కడ సరైన వసతి లేకపోవడంతో శిథిలావస్థలో ఉన్న డాక్టర్ క్వార్టర్‌లో దీన్ని కొనసాగిస్తున్నారు. మొదట రెండు సంవత్సరాలు ఇక్కడ పనిచేయడానికి వైద్యులు ముందుకు రాలేదు. ఆ తరువాత వచ్చిన వైద్యురాలు అంకితభావంతో సేవలందిస్తుండడంతో రోజుకు 200 మంది వరకు రోగులు ఈ వైద్యశాలకు వస్తున్నారు. ఈ వైద్యశాలను ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలోని డాక్టర్‌కు చెందిన పాత క్వార్టర్‌లో కొనసాగిస్తున్నారు. ఇక్కడ రోగులకు కనీసం మరుగుదొడ్డి, తాగునీటి సౌకర్యం కూడా లేదు. స్త్రీలను పరిక్షించడానికి ప్రత్యేక గది కూడా లేదు. డాక్టర్ క్వార్టర్‌లో పాత సామన్లు వేస్తుండడంతో ఇక్కడ పని చేయడం వైద్యురాలికి ఎంతో అసౌకర్యంగా ఉందని రోగులే అంటున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో వంద పడకల వైద్యశాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.26 కోట్లు మంజూరు చేసింది. దీనికి ఇటీవల మంత్రులు శంకుస్థాపన కూడా చేశారు. కొత్తభవనం నిర్మాణం చేయాలంటే ఉన్న పాత భవనాలను కూల్చివేయడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దీంతో ప్రస్తుత వసతి కూడా లేకుండా పోతుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఇప్పటికే అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశారు. వీటితో పాటు ఈ హోమియో వైద్యశాలకు కూడా శాశ్వత భవనం ఏర్పాటు చేయడానికి ప్రస్తుత ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు చొరవ తీసుకోవాలని కోదాడ పట్టణవాసులు కోరుతున్నారు.

ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి



కోదాడలో వంద పడకల వైద్యశాల నిర్మాణానికి ప్రజాప్రతినిధుల కృషి అభినందనీయం. అయితే కోదాడలోని ప్రభుత్వ హోమియో వైద్యశాల పేద రోగులకు విలువైన సేవలందిస్తుంది. రోగులు కూడా ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. కావున ఈ ఆస్పతిలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే, మంత్రి దృష్టి సారించాలి. ఈ వైద్యశాలకు కనీస వసతులతో పాటు మందులు అందిస్తే పేద రోగులకు ఎంతో ఉపయోగపడుతుంది.

– కనగాల జనార్దన్‌రావు, సామాజిక కార్యకర్త, కోదాడ

పాఠశాలల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



విద్యుత్ మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు

పాలకవీడు : మండలంలోని మూసీఒడ్డుసింగారం, బొత్తలపాలెంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల నూతన కమిటీలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంపిక చేసినట్లు ఎంపీఓ దయాకర్ తెలిపారు. ఆయా గ్రామాల్లోని మహిళా సమాఖ్య సభ్యురాళ్లు అధ్యక్షురాళ్లుగా, విద్యార్థుల తల్లులు సభ్యులుగా ప్రధానోపాధ్యాయులు కన్వీనర్లుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో బుధవారం విద్యుత్ మరమ్మతుల పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణం, తరగతి గదుల్లో విద్యుదీకరణ, పర్నీచర్, పారిశుద్ధ్య నిర్వహణ, యూనిఫాం కుట్టు పని తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



కోదాడరూరల్ : రంజాన్ తోఫా అందజేస్తున్న మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు



అనంతగిరి : శాంతినగర్‌లో ఇఫ్తార్‌విందును ప్రారంభిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ముస్లింలకు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ఇఫ్తార్ విందు ప్రతీక నిలుస్తాయని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో భాషబోయిన భాస్కర్‌రావు, నలజాల శ్రీనివాసరావు, ముస్లిం పెద్దలు తదితరులు ఉన్నారు.

పరమత సహనాన్ని కలిగి ఉండాలి

అనంతగిరి : ప్రతిఒక్కరూ పరమత సహనాన్ని కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకు ల గోపాల్‌రెడ్డి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, నాయకులు బుర్రా పుల్లారెడ్డి, కూరపాటి భూపతి, అఫ్జల్, రాఘవరెడ్డి, బుర్రా నర్సిరెడ్డి, కరిశ రాజు, అనిల్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెగా పల్లె ప్రకృతి వనం దగ్ధం



నారాయణపురంలో దగ్ధమైన పల్లె ప్రకృతి వనం

నడిగూడెం : మండలంలోని నారాయణపురంలో మెగా పల్లె ప్రకృతి వనం దగ్ధమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో మూడేళ్ల కిందట ప్రభుత్వం ఎకరం విస్తీర్ణంలో మెగా పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. అక్కడ లక్షల రూపాయల వ్యయంతో వందల మొక్కలను పెంచుతున్నారు. పల్లె ప్రకృతి వనం మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ తీగలు ఈ నెల 9న జాయింట్ కావడంతో నిప్పురవ్వలు వనంలోని చెత్తపై పడి మంటలు చెలరేగి క్రమేపీ మొక్కలకు వ్యాపించి ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. కాగా, పల్లె ప్రకృతి వనం పక్కనే ఉన్న కోళ్ల ఫారానికి కూడా మంటలు వ్యాప్తి చెందడంతో కొంత దగ్ధమైంది. ఈ ఘటనలో దాదాపు 90 శాతం మొక్కలు బుగ్గిపాలయ్యాయి.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



సీతారాంపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామచంద్రస్వామి దేవాలయం

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో గురువారం నుంచి ఈ నెల 13వ రకు విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. గురువారం గణపతి పూజ, స్వస్తి వాచనం, పంచగవ్య ప్రాసన, అఖండ దీపారాధన, అంకురారోపణ, రక్షాబంధనం, దీక్ష కంకణ వస్త్రధారణ, సాయంత్రం మంటవ అవాహన దేవతల పూజ, మూలమంత్ర జపములు, హోమం, జలాధివాసం, మంగళ నీరాజనం, తీర్థప్రసాద వితరణ నిర్వహించనున్నారు. 12న మంట దేవతల పూజలు, మూలమంత్ర జపాలు, హోమం, ప్రతిష్ఠామూర్తులకు అభిషేకం, మంగళ నీరాజనం, మంత్రపుష్పం, సాయంత్రం దేవతాహ్వానం, ధాన్యాధివాసము, పుష్ప, ఫల, శయ్యాధివాసములు, మంగళ నీరాజనం, 13న ప్రాతఃకాల పూజలు, ప్రతిష్ఠ మూర్తులకు స్నాపనం మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

వివాదంలో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయొద్దని వినతి

మద్దిరాల: వివాదంలో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయొద్దని వల్లపు అవిలయ్య, రమేష్ కోరారు. ఈమేరకు బుధవారం మద్దిరాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 434 సర్వే నంబర్ గల భూమి వివాదంలో ఉండడం వల్ల కోర్టును ఆశ్రయించామని, ఎంతో విలువల గల భూమి కావడంతో కాస్తు కబ్జాలో ఉన్న తమ భూమిని కొంత మంది రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు కుట్ర చేస్తున్నారని తెలిపారు. కోర్టు తీర్పు వచ్చే వరకు ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయొద్దని అన్నారు. ఈవిషయంపై తహసీల్దార్ స్పందిస్తూ కోర్టు ఆర్డర్ లేకుండా ప్రభుత్వ భూమిని గానీ ఇలాంటి భూములను గానీ రిజిస్ట్రేషన్ చేయడానికి లేదని, ఉన్నత అధికారులకు తెలియజేసి వారి ఆదేశాలను పాటిస్తామని తెలిపారు.

రంజాన్ వేడుకలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని పెర్ల్ ఇన్ఫినిటీ స్కూల్‌లో బుధవారం ముందస్తు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టపల్లి గోశాలకు పశుగ్రాసం అందజేత



గోశాలకు గడ్డి తరలిస్తున్న దాతలు

నేరేడుచర్ల : మఠంపల్లి మండలం మట్టపల్లిలో గల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ సన్నిధిలో గల గోశాలకు నేరేడుచర్ల మున్సిపాలిటీకి చెందిన దాతలు నూకల శ్రీనివాస్‌రెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డిలు బుధవారం రెండు ట్రాక్టర్లపై పశు గ్రాసం తీసుకెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది పంటలు పూర్తి కాగానే మట్టపల్లిలోని గోశాలకు రెండు ట్రాక్టర్ల గడ్డి అందిస్తున్నట్లు తెలిపారు.

గోశాలకు గడ్డి అందించాలి

కోదాడ : కోదాడ సమీపంలో గల పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం వద్ద ఉన్న గోశాలలోని పశువులకు గడ్డి కొరత ఏర్పడిందని, దాతలు ముందుకొచ్చి గడ్డి అందించాలని ఆలయ కార్యనిర్వహణ అధికారి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. భక్తులు వారి స్థోమతను బట్టి గోశాలకు గడ్డి ఇవ్వాలని, వివరాలకు 9949932558 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

టెట్ దరఖాస్తు ఫీజు తగ్గించాలి

మిర్యాలగూడ టౌన్: గతంలో కంటే ఈసారి ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు తక్కువ మంది దరఖాస్తు చేసుకున్నందున.. ప్రభుత్వ దరఖాస్తు ఫీజును తగ్గించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో టెట్ దరఖాస్తు ఫీజు రూ.200 ఉంటే ఈసారి రూ.1000కి పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. టెట్ దరఖాస్తు గడువును మరో 10రోజులు పొడిగించిన నేపథ్యంలో ఫీజును తగ్గించి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

ఆర్డీఆర్ వాహనం తనిఖీ

చివ్వెంల(సూర్యాపేట): ఎన్నికల విధుల్లో భాగంగా చివ్వెంల మండల పరిధిలోని ఖాసీంపేట గ్రామ శివారులో హైదరాబాద్-విజయవాడ రహదారిపై బుధవారం రాత్రి పోలీసులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేశారు. ఖాసీంపేట గ్రామంలో ఇఫ్తార్ విందుకు వెళ్లి వస్తుండగా పోలీసులు ఆయన వాహనాన్ని తనిఖీ చేశారు.

అధ్వానంగా డ్రెయినేజీలు



బృందావనపురంలోని ఐదవ వార్డులో ఇళ్ల మధ్య నిలిచిన మురుగు నీరు

నడిగూడెం : మండలంలోని బృందావనపురంలో డ్రెయినేజీలు అధ్వానంగా మారాయి. గ్రామంలోని ఐదవ వార్డుతో పాటు పలు కాలనీల్లో మురుగు కాల్వల్లో పూడిక తీయకపోవడంతో మురుగు నీరు ఇళ్ల మధ్యనే నిల్వ ఉంటోంది. దీంతో దుర్గంధం వెదజల్లుతోందని, దోమలు, ఈగలు సంచారం పెరిగిందని ఆయా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదవ వార్డులో పలువురు సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నట్లు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైభవంగా నారసింహుని నిత్యకల్యాణం



తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని బుధవారం అర్చకులు వేదమంత్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, నిత్యహోమం పూర్తిగావించి శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో వధూవరులుగా అందంగా ముస్తాబు చేసి ఎదుర్కోళ్ల మహోత్స సంవాదం రసవత్తరంగా రక్తిగట్టించారు. కల్యాణతంతులో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాభంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణను తలంబ్రాల మహోత్సవంతో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై ఆలయ తిరుమాఢ వీధుల్లో ఊరేగించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ఉగాది పురస్కారం



ఉగాది పురస్కారం అందుకుంటున్న గిరిజాకుమారి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మంత్రిప్రగడ గిరిజాకుమారికి ఉగాది పురస్కారం లభించింది. వివిధ విభాగాల్లో సామాజిక సేవలందిస్తున్న వారికి బూరుగడ్డ గ్రామంలోని శ్రీరామాంజనేయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఉగాది పురస్కారాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం బూరుగడ్డలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీరామాంజనేయ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చిమట సైదులు చేతుల మీదుగా ఆమెకు ఉగాది పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ వైస్ చైర్మన్ ఆవుల పెద్దచంద్రయ్య, కళాకారులు రౌతు వెంకటేశ్వర్లు, యరగాని గోపాలం, సత్యనారాయణ, లింగయ్య, మాధవి, పద్మ, సైదమ్మ, సునిత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న కేఎల్ఎన్ ప్రసాద్

నడిగూడెం : పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి దంపతుల నాయకత్వంలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని ఆయన పేర్కొన్నారు. కోదాడలో 100 పడకల అస్పత్రి నిర్మాణం, ఎత్తిపోతల పథకాల అభివృద్ధి జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



సైబర్ నేరాలు, చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అనిల్‌రెడ్డి

కోదాడరూరల్ : విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని కోదాడ రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని మలిపుడి కాలనీలో గల గురుకుల కళాశాలలో సైబర్ నేరాలు, చట్టలపై పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు అడుగుతుంటారని ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్ టెక్నాలజీని చదువులో విషయ పరిజ్ఞానం కోసం మాత్రమే వాడుకోవాలని, సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టవద్దని తెలిపారు. చట్టలపై అవగాహన పెంచుకోవాలని శాంతిభద్రతలకు ఆటంకం కలిగించవద్దని చెప్పారు. వీటిపై తల్లిదండ్రులకు, ప్రజలకు కూడా అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవితారాణి, షీటీం కానిస్టేబల్ శివరాం, శ్రీనివాసరావు, వెంకటనారాయణ, చంద్రశేఖర్, శ్రీనివాస్, యల్లయ్య, గోపి, నాగార్జున, కృష్ణాచారి తదితరులు ఉన్నారు.

కళ ప్రజల కోసమని నమ్మిన వ్యక్తి కానూరి



కోదాడరూరల్ : కానూరి వెంకటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు




గరిడేపల్లి : వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : కళ కళ కోసం కాదు ప్రజల కోసమని నమ్మిన వ్యక్తి కానూరి వెంకటేశ్వరరావు అని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. బుధవారం కోదాడలోని లాల్ బంగ్లాలో అరుణోదయ వ్యవస్థాపక అధ్యక్షుడు కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోపిడి, అసమానతలు లేని సమాజం కోసం వెంకటేశ్వరరావు తన కలాన్ని, గళాన్ని అంకితం చేశారని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహారావు, పీవైఎల్ జిల్లా నాయకులు అనంత రామయ్య, కామళ్ల ప్రతాప్, మైసయ్య, విజయ్, రామారావు, ఖాసీం, నరసింహారావు, వెంకన్న తదితరులు ఉన్నారు.

వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు వెంకటేశ్వరరావు వర్ధంతి వేడుకలను ఆ సమాఖ్య గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా నాయకుడు గండు నగేష్ మాట్లాడుతూ.. అసమానతల వ్యవస్థ మార్పు కోసం తన రచనల ద్వారా పోరాడిన వ్యక్తి వెంకటేశ్వరరావు అని, ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కామళ్ల నవీన్, గండు నాగేశ్వరరావు, మాశెట్టి అంజయ్య, శ్రీను, అంజయ్య, కోటయ్య, చింటు, దాసు, లచ్చయ్య, ముత్తయ్య, అజిత్, భిక్షం, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కబేళాకు తరలిస్తున్న గోవుల పట్టివేత



గోవులతో పట్టుబడిన వాహనం

మునగాల : కబేళాకు తరలిస్తున్న గోవులను మంగళవారం రాత్రి మునగాల పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా కోదాడ నుంచి హైదరాబాద్ వైపు అక్రమంగా 9 గోవులతో వెళ్తున్న బొలెరో గూడ్స్ వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని గోవులను గోశాలకు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శాశ్వత చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎం బొల్లెద్దు పాల్

మిర్యాలగూడ టౌన్: వాసవీ క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ అధ్యక్షుడు రేపాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో శాశ్వత చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్‌లో వాసవీ క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, కోశాధికారి కలకోట లక్ష్మయ్య, ఐఈసీ ఆఫీసర్ తెడ్ల జవహర్‌తో కలిసి డిపో మేనేజర్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బండారు వెంకటేశ్వర్లు, మిర్యాల శత్రయ్య, జనార్దన్, గుండా మల్లయ్య, నీలా ఆనంద్, ఉప్పల విద్యాసాగర్, లకుమారపు పాండురంగయ్య, శ్రీనివాస్, ఓరుగంటి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.